# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

గురువారం | 11 జనవరి 2024 | పేజీలు 8


## రాజధానిలేని రాష్ట్రాన్ని పాలిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదే



**గంగవరం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సుమారు నాలుగున్నర సంవత్సరం అయినా ఇంతవరకు రాష్ట్రానికి రాజధాని లేకుండా పాలించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి విమర్శించాడు.మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మండలంలోని కళ్ళు పల్లె మరియు గంగవరం పంచాయతీలలోని పలు గ్రామాలలో బుధవారం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కల్లుపల్లి పంచాయతీలోని మల్లేరు, సామరాజు పల్లి, కల్లుపల్లి, ఎల్లంపల్లి, బూడిదపల్లిలతో పాటు గంగవరంలోని వి. రామాపురం, చీలావారిపల్లి, కూర్నిపల్లి,కొత్త ఇండ్లలోఆయన పర్యటన సాగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కల్లుపల్లి పంచాయతీ కేంద్రంలో ఆయనకు భారీ గజమాలతో స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోచంద్రబాబు నాయుడుమన రాష్ట్రానికినిరుద్యోగ యువత కోసం ఎన్నో

మిగతా 2 లో

## సామాజిక సమతా సంకల్ప రక్తదాన శిబిరాల ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక సమతా సంకల్పంలో భాగంగా ఈ నెల 12న జిల్లా కేంద్రమైన చిత్తూరు, డివిజన్ కేంద్రాలు అయిన పలమనేరు, నగరి,కుప్పం లలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 12న జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి నందు, కుప్పం పిఈఎస్ మెడికల్ కాలేజీ నందు,పలమనేరు సి హెచ్ సి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జిల్లా ప్రధాన ఆసుపత్రి వారిచే రక్తదాన శిబిరాలు నిర్వహిస్తుండగా, నగరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రెడ్ క్రాస్ సొసైటీ వారి చే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేవారు ఆయా డివిజన్ కేంద్రాల్లోని ఆర్డీఓ కార్యాలయాలలో పేరు ను ముందస్తుగా నమోదు చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## విలువలతో కూడిన విద్య ఉన్నతకు సోపానం : మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

సంస్కృతి సాంప్రదాయాల వంటి విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు అందుకుంటారని, ఆ దశగా అకార్డు ముందుకు సాగాలని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. అకార్డు స్కూల్స్ పదో వార్షికోత్సవ వేడుకలు పి ఎల్ ఆర్ కన్వెన్షన్ హాలులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి బాలలే రేపటి పౌరులని వారి జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. పిల్లల్లోని ఆసక్తిని గమనించి, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించాలని సూచించారు. భావి భారత పౌరులైన విద్యార్థులకు మంచి భవిష్యత్తును



అందించేందుకు కృషి చేస్తున్న అకార్డు స్కూల్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. అనంతరం ఆ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1984లో ప్రశాంత్ ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యారంగంలోకి ప్రవేశించమన్నారు. 24 మంది విద్యార్థులతో ప్రారంభించిన మా స్కూలు ఇప్పుడు 1800 మంది విద్యార్థులతో నడుస్తుందన్నారు. తన కుమారులు ఇద్దరు విద్యారంగంలో ఒక ప్రవేశించి ఆకార్డ్ స్కూలును 2012లో స్థాపించి, ప్రస్తుత నాలుగు బ్రాంచీలతో 48 విద్యార్థులతో నడుస్తోందని వెల్లడించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకారంతోనే స్థాయికి వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన శ్రీపద్మావతి మహిళ యూనివర్సిటీ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ రజిని మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పి, వారి భవిష్యత్తుకు బంగారు బాటల్లో వేసేందుకు అకార్డ్ కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ఆశయ సాధన కోసం పట్టుదలతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, జింక్ ఫుడ్ లకు దూరంగా ఉంటూ, మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని

మిగతా 2 లో

## ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిన తెలుగు యువత



**తిరుపతి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు యువకులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికించి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని విస్మరించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పై చీటింగ్,క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చీటింగ్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఏ మేరకు బుధవారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో సీఎం జగన్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు చీటింగ్ కేసు పెట్టాలని తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ తో పాటు తెలుగు యువత నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ జగన్మోహన్ రెడ్డి అధికారం లెక్క వచ్చాక

మిగతా 2 లో

### పరిపాలనలో సమయపాలన ముఖ్యం

## లేకుంటే క్రమశిక్షణ చర్యలు : విసి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పరిపాలనలో సమయపాలన పాటించాలని, లేదంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఉప కులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. వర్సిటీ పరిపాలన భవనంలోని ఫైనాన్స్ బ్రాంచ్, స్పెషల్ సెల్ విభాగాలలో బుధవారం విసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. పరిపాలనా భవనంలోని వివిధ విభాగాలలో పనిచేసే ఉద్యోగులందరూ సమయపాలన ముఖ్యమని, అలాగే ఎక్కడ కూడా పెండింగ్ ఫైల్స్ ఉండకూడదని సూచించారు. ఉద్యోగుల హాజరుపై, పనితీరుపై నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిటీలోని పరిపాలన భవనం, వివిధ డైరెక్టరేట్ లు, ప్రిన్సిపల్ కార్యాలయ భవనాల చుట్టూ, విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగులను తిప్పుకోవద్దని, ఖచ్చితమైన సమాచారం వారికి అందించాలని

మిగతా 2 లో

### అంగన్వాడీలపై

## ఎస్మా రద్దు చేయండి

### - రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం డిమాండ్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** అంగన్వాడి సమ్మెపై ప్రభుత్వం ఎస్మాను పెట్టి, బెదిరించడం మానుకోవాలని, జీతాలు పెంచాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నగరకార్యదర్శి టీ. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. టిడిపి తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు ఓ వి రమణ, ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు పి అంజయ్య, సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సురేంద్రనాథ్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ హాజరై మాట్లాడుతూ అంగనవాడి టీచర్లు చేస్తున్న సమ్మె న్యాయమైనదని, చట్టబద్ధమైనదన్నారు. నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్లే రాష్ట్రంలో

మిగతా 2 లో

### ఉద్యానవన శాఖ అధికారి రైతులకు

## అందుబాటులో లేరని ఎంపీపీ ఆగ్రహం

- రూ.14 కోట్లతో నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ లు
- రూ. 28 కోట్ల తో మహిళలకు బ్యాంకు రుణాలు
- త్వరలో మోడల్ స్కూల్ భవనాలు ప్రారంభోత్సవం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని రైతులకు ఉద్యానవన శాఖ అధికారి సంతోషి కుమారి అందుబాటులో ఉండడం లేదని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం పండ్ల తోటల పెంపకం కోసం రాయితీలు ఇస్తున్న అధికారులు అందుబాటులో లేక అవి రైతులకు చేరడం లేదని మండి పడ్డారు. ఉద్యానవన శాఖ అధికారి రొంపిచెర్ల మండలంలో పర్యటించడం లేదని ఆరోపించారు. వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు నివేదికలు పంపాలని ఎంపీపీ అధికారులను ఆదేశించారు. త్వరలోనే రొంపిచెర్ల ఆదర్శ పాఠశాల భవనాలను ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు. ట్రాన్స్కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఈ మధ్యకాలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చోరీ ఎక్కువ అయింది అన్నారు. రాత్రిపూట

మిగతా 2 లో

## బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలిద్దాం

### బాలల పనికి ముగింపు పలికి విద్యను అందిద్దాం : డీఎస్పీ కాటమరాజు



**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించి వాళ్ల బావ స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ఉందని దిశ డిఎస్పి కాటమరాజు పిలుపునిచ్చారు. బాల కార్మిక రహిత రాష్ట్రంమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆద్వర్యంలో నేర దర్యాప్తు విభాగం వారు ఈ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు "ఆపరేషన్ స్వేచ్ఛ" అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలనే ఉద్దేశంతో సిఐడి డీజి ఉత్తర్వులతో, జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు దిశా డి.ఎస్.పి కాటమరాజు ఆధ్వర్యంలో బుధవారం పద్మావతి ఫార్మసీ కాలేజీ నుంచి తిరుచానూరు పూడి కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా దిశా డి.యస్.పి కాటమ రాజు మాట్లాడుతూ ఈ ఆపరేషన్ స్వేచ్ఛ అనే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 5 నుండి 11 తేది వరకు జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లా పోలీసు శాఖ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల బాల కార్మికులుగా పనిచేస్తున్న 8 మంది బాలలను విడిపించి, సురక్షితంగా వారి తల్లి దండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ప్రతి భారతీయ పౌరుడు స్వేచ్ఛగా భారత రాజ్యాంగం అనుగ్రహించిన "23వ నిబంధన ప్రకారం: వెట్టిచాకిరి, బానిసత్వం, మనుషుల క్రయ విక్రయాలు నిషేధం, 24వ నిబంధన ప్రకారం: బాల కార్మిక వ్యవస్థ నిషేధం- 14

మిగతా 2 లో

# అంగన్వాడీలపై ఎస్మా రద్దు చేయండి

అనేక సమ్మెలు జరుగుతున్నాయని విమర్శించారు. సమస్యలను పరిష్కరించకపోతే 2024లో జగన్మోహన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ అంగనవాడి సమ్మెను ఎస్మా చట్టాన్ని ఉపయోగించి అనచలేరని అన్నారు. ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపి సమ్మెను విరమింప చేయడానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. సోకాజు నోటీసులు ఇచ్చి అంగనవాడి టీచర్లను భయపెట్టలేరన్నారు. ప్రజల మద్దతుతో సమ్మెను ముందుకు తీసుకెళ్తామని, అవసరమైతే రాష్ట్ర బందుకు కూడా వెనకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే వేణుగోపాల్, ఎం.జయంతి, తంజావూరు మురళి, డీ.పార్థసారథి, ఎండి.రవి, రాజా పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలిద్దాం

ఏండ్లలోపు పిల్లలను కఠినమైన శ్రమతో కూడిన గనులు, కర్మాగారాల్లో పనిచేయించకూడదు." ప్రాథమిక హక్కుల్ని అనుభవించడానికి అర్హుడు. భారత రాజ్యాంగం ప్రకారం ఎవరికీ ఎవరినీ నిర్బంధించి ఏ పని చేయించుకునే అధికారం లేదు. ఒకవేళ ఎవరైనా అతిక్రమిస్తే వారు చట్టపరంగా శిక్షార్హులు అవుతారన్నారు.బాల కార్మిక వ్యవస్థలో మగ్గుతున్న పిల్లల్ని విడిపించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి, వారికి స్వేచ్ఛ జీవితాన్ని కల్పించడానికి ప్రతి ఒక్కరు వెట్టిచాకిరి, బాల కార్మిక నిర్మూలనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కృష్ణ రెడ్డి, మండల లీగల్ సర్వీసు అథారిటీ సభ్యులు, కమాండ్ కంట్రోల్ రూమ్ యస్.ఐ శివాజీ, పోలీసు శాఖ సిబ్బంది, లేబర్ శాఖ, శ్రీపద్మావతి స్కూల్ అఫ్ ఫార్మసీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉద్యానవన శాఖ అధికారి రైతులకు
## అందుబాటులో లేరని ఎంపీపీ ఆగ్రహం

వ్యవసాయ పొలాల్లో తిరుగుతున్న కొత్త వ్యక్తులపై రైతులు నిఘావేసి ఉంచాలన్నారు.రూ.14 కోట్లతో నాలుగు విద్యుత్ సబ్స్టేషన్లను నిర్మించామని అన్నారు. 9గంటల పాటు పగటిపూట వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలలో వీధి దీపాలు త్రాగునీటి మోటర్లు 24 గంటలు కరెంటు సరఫరా అవుతుందని దీనివలన కరెంటు వృధా అవుతున్నదన్నారు. కరెంటును పొదుపు చేయాలని సూచించారు. నాలుగు సంవత్సరాలలో 250 విద్యుత్ కనెక్షన్లు రైతులకు

## మొదటి పేజీ తరువాయి

ఉచితంగా మంజూరు చేశామని తెలిపారు. రూ.5 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించిందని తెలిపారు. అలాగే ఏపీఎం బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే 523 స్వయం సహాయక సంఘాల సభ్యులకు వైయస్సార్ ఆసరా పథకంలో రూ.5 కోట్లు నిధులను ప్రభుత్వం వారి అకౌంట్లో జమ చేస్తుందన్నారు. అలాగే సభ్యులకు రూ 28 కోట్లు బ్యాంకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, ఎంపీడీవో రాజేంద్ర, తహసీల్దార్ అమర్ నాథ్, ఎంపీటీసీలు సిరాజున్నీసా, రమణమ్మ, సర్పంచ్ లు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, ప్రసాద్ నాయుడు, అన్సర్ బాషా, పీహెచ్ సీ డాక్టర్ వినయ్, ఎంఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిలేని రాష్ట్రాన్ని పాలిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి దే

కంపెనీలను పెట్టాడని మరి ఈ ప్రభుత్వంలో జగన్ ఎన్ని కంపెనీలను రాష్ట్రంలో ప్రవేశపెట్టాడంటూ ప్రశ్నించాడు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నాలుగున్నర సంవత్సరమైనా ఇంతవరకు మనకి రాజధాని దిక్కు లేదంటు ఎద్దేవా చేశాడు.రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజా శ్రేయస్సే తన ధ్యేయంగా ప్రజల కోసం అనునిత్యం ఆరటపడే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవడం మన బాధ్యత అంటూఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, మరియు నాయకులు రామ్మోహన్ నాయుడు, సతీష్ నాయుడు,విజయ్, సుబ్బారెడ్డి, సూరి, భరత్,బాలాజీ,సుమన్,లోకనాథ నాయుడు, గంగాధర్ నాయుడు, నారాయణ, మోహన్ రెడ్డి,ప్రసాద్ నాయుడు, చంద్రప్ప, శ్రీనివాసులతో పాటు జనసేన నాయకులు దిలీప్, చంద్ర, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య ఉన్నతకు సోపానం : మేయర్ డాక్టర్ శిరీష

సూచించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ డైరెక్టర్ నువ్వు వివేక్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

✓ ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్లు విడుదల చేస్తామని మెగా డీఎస్సీలో నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తానని ప్రభుత్వ శాఖల్లో రెండు లక్షల 30 వేల హామీ ఇచ్చారన్నారు. కానీ హామీలను పూర్తిగా విస్మరించి నిరుద్యోగ యువతకు మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ఉద్యోగాల విప్లవం తీసుకొస్తానన్న ముఖ్యమంత్రి అయిదేళ్లు గడుస్తున్న ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు? ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ యువతి యువకులు బలవన్మరణాలకు పాల్పడ్డారని దానికి ముఖ్యమంత్రి బాధ్యుడని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ అంటూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21,575 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. 2024 ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తిరుపతి నగర అధ్యక్షులు కరణం సందీప్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ యువత నాయకులు లోకేష్,గోపి,యుగంధర్, వంశీ పాల్గొన్నారు.

### పరిపాలనలో సమయపాలన ముఖ్యం
## లేకుంటే క్రమశిక్షణ చర్యలు : విసి

ఆదేశించారు. నెలలో ప్రతివారం ఒక్కో విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎస్వీయూ ప్రిన్సిపల్ అందురు కార్యాలయలలో సమయపాలన పాటించాలని, ఆఫీసులలో ఖాళీ సీట్లు కనబడకూడదని, ఏ ఫైల్ కూడా 12 గంటలకంటే ఎక్కువ సమయం ఉద్యోగుల టేబుల్ పై ఉండకూడదని, సమయపాలన విషయంలోనూ ఖచ్చితంగా వుండాలని ఉద్యోగులకు మార్గదర్శకాలు ఇచ్చారు. తప్పుచేస్తే క్రమశిక్షణ చర్యలు కింద తక్షణం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి, నిర్లక్ష్య సమాధానాలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా సహించబోమని స్పష్టం చేశారు.

## 7 వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

**పలమనేరు మేజర్ న్యూస్**



ఏడవ రోజు కూడా మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగింది .ఈ కార్యక్రమానికి ఏఐటియు సి నియోజకవర్గ కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చర్చలు సానుకూలంగా రానందువలన ఈ సమ్మెను కొనసాగు ఇస్తున్నాము నాలుగో రోజు ఐదో రోజు చర్చలకు పిలిచారు మాట్లాడిన తర్వాత అనుకూలించినందుకు ఆరో రోజు ఏడో రోజు చర్చలకే పిలవలేదు అందుకే ఈరోజు రాష్ట్రమంతా భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు.

1సమాన పనికి సమానమేతనం 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలి

2 టైం స్కేల్ వర్తింపచేయాలి

3 మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలి

4 మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి

5 మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులకు వైప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి తదితర డిమాండ్తో సమ్మె నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు

ఈ కార్యక్రమానికి జాన్ ఆనంద్ సి.శ్రీనివాసులు వై బాబు బి.వెంకటేష్ ఆనంద్ వాసు ఎం బాలాజీ టి వెంకటరమణ,అరునమ్మ లక్షుమమ్మ ఇతరులు పాల్గొన్నారు

## తెట్టు మిట్ట దళితులకు స్మశాన స్థలం కేటాయించాలి

**గంగవరం మేజర్ న్యూస్**



గంగవరం మండలం కొత్తపల్లి పంచాయతీ తెట్టు మిట్ట గ్రామ దళితులకు స్మశాన స్థలాన్ని కేటాయించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ డివిజన్ నాయకులు మనీ ఆధ్వర్యంలో బుధవారం గంగవరం తాసిల్దార్ కు గ్రామస్తులతో కలిసి మెమోరాండం ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా డివి మునిరత్నం ,వేలయుధం , మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్తులు స్మశానం లేక చనిపోయిన వారిని చెరువులు, వంకలు ,వాగుల్లో పూడ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు పక్కా స్మశానాలు ఏర్పాటు చేయాలని చట్టాలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం వాటిని అమలు పరచడములో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. నవంబర్ 30వ తేదీన తెట్టుమిట్ట గ్రామములో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన సందర్భంగా స్మశాన విషయాన్ని జాతీయ మానవ హక్కుల సంస్థ వారితోపాటు గ్రామస్తులు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందిస్తూ గ్రామం వద్ద ప్రభుత్వ స్థలము ఉంటే కచ్చితంగా స్మశానానికి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని , గ్రామం వద్ద ప్రభుత్వ స్థలం ఉందని గుర్తు చేశారు. ఈ స్మశాన విషయంలో తాసిల్దార్ స్పందించి వెంటనే తెట్టుమిట్ట గ్రామానికి పక్కా స్మశానం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, సుబ్రమణ్యం, ఆనంద్, రెడ్డప్ప, వినోద్ కుమార్, శ్రీనివాసులు, బాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రారంభం

**చౌడేపల్లి(మెజర్ న్యూస్):** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర దృశ్యకళల అకాడమీ డైరెక్టర్ కూరపర్తి అంజిబాబు జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తిలు ప్రారంభించారు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుఢ్యాన్ని ఇస్తాయని ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలని వారు ఆకాంక్షించారు మండల స్థాయిలో జరిగే క్రీడా పోటీలందు డబుల్ బ్యాడ్మింటన్ పోటీలలో చౌడేపల్లి కి చెందిన సుబ్రహ్మణ్యం సింగ్ బాలాజీ గెలుపొందారు మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ ఎంపీటీసీ తొండా శ్రీరాములు సర్పంచులు కృష్ణారెడ్డి షంషీర్ ఓబుల్ రెడ్డి ఎంపీడీవో సుధాకర్ ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు రెడ్డి మండలంలోని క్రీడాకారులు పాల్గొన్నారు.

## హెూరా హెూరీగా ఆడుదాం ఆంధ్ర పోటీలు

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన రొంపిచెర్లలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి పోటీలను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహించారు. పురుషుల విభాగంలో వాలీబాల్ పోటీలలో సెమీఫైనల్స్ లో గానుగ చింత జట్టుపై రొంపిచెర్ల-1 జట్టు విజయం సాధించింది. మహిళల విభాగంలో బొమ్మయ్యగారిపల్లి జట్టుపై రొంపిచెర్ల జట్టు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, ఎంపీడీవో రాజేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, కోటా వెంకటరమణ, శ్రీనాథ నాయుడు, కరీముల్లా, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నట్లు అన్నమయ్య జిల్లా పీలేరు అటవీ శాఖ నిఘా విభాగం డీఎఫ్ఓ సుబ్బారెడ్డి తెలిపారు. డీఎఫ్ఓ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఎర్రచందనం అక్రమ రవాణా అవుతుందని అందిన రహస్య సమాచారం మేరకు పులిచెర్ల మండలం, కొత్తపేట వద్ద కాపుకాసి ఉండగా రొంపిచెర్ల వైపు నుంచి అతి వేగంగా సిల్వర్ రంగు మహేంద్ర కారు (ఏపీ 39 హెచ్ ఈ 1373) నెంబర్ గల కారు రావడంతో నిలిపిన ఆపకపోవడంతో వెంబడించామని తెలిపారు. కారును గంగాధర నెల్లూరు మండలంలోని వెంకటాపురం వద్ద రోడ్డు పక్కన ఆపి డ్రైవర్ పరారు అయ్యారని తెలిపారు. వాహనంలో గాలించగా 8 ఎర్రచందన దుంగలు ఉన్నాయని తెలిపారు. వాహనంతో సహా ఎర్రచందనం విలువ సుమారు 12 లక్షలు ఉంటుందన్నారు. ఈ దాడిలో సంచార విభాగం ఎఫ్ ఆర్ ఓ వెంకటరమణ, ఎఫ్ బీ ఓ ప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్లు రవితేజ, వెంకటేష్, మల్లికార్జున, డ్రైవర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర పైన వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తహసీల్దార్ అమర నాథ్ బహుమతుల ప్రధానం చేశారు. రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలను నిర్వహించారు. విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఈ నెల 19న ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఇందిరా, శ్రీనివాసులు, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, సీర్పీలు అనసూయ, కిరణ్, రాజేంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దుకాణం ముందు చెత్త పోయడం ఏమిటి?

**పన్నులు కట్టి రోడ్లు పై మురుగునీరు వదిలితే పట్టించుకోరా!!**



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్.**

వరదయ్యపాలెం మేజర్ పంచాయితీలోనీ ఓ దుకాణదారుడు పన్ను కట్టలేదని,పంచాయితీ సిబ్బంది చెత్తను తెచ్చి దుకాణం ఎదుట వేయడం జరిగిందని ఆవేదన వక్త పరచారు.దుకాణాదారుడు విషయం అర్థం కాక పంచాయతీ సిబ్బందిని అడిగితె..ఎక్కువ మాట్లాడితే ట్రాక్టర్ లో చెత్త మొత్తం ఇక్కడే డంప్ చేస్తామని దురుసు గా మాట్లాడినట్టు దుకాణ యజమాని తెలిపారు.500 వందలు రూపాయలు ఉన్న పన్ను 750 పెంచారాని,ఒక్క షట్టర్ ఉన్న షాపుకి,నాలుగు షట్టర్ లు ఉన్న షాప్ కి ఒకే టాక్స్ వసులు చేయడం కరెక్ట్ కాదన్నారు.ముందస్తు సమాచారం గాని,ఎటువంటి నోటీసులు గాని ఇవ్వకుండా ఇటువంటి పనులు చేయడం ఏంటి అని ప్రశ్నిస్తూ, అధికారులు ఇదే నిబద్దత పంచాయితీలోని ప్రధాన సమస్యలపై దృష్టి పెడితే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు.ఇదే విషయంపై పంచాయతీ సెక్రటరీ బసిరెడ్డి వివరణ కోరగా తాము చెత్త పోయలేదని టాక్స్ కట్టనందుకు వారి దుకాణం ముందు చెత్త తీయడం లేదన్నారు.ఏదమైనా అధికారులు పంచాయితీలో ప్రధాన రోడ్లలో డ్రైనేజీ వదుళుతున్న విషయంపై,వీధి లైట్లు సమస్య,వంటి మొదలగు సమస్యలపై దృష్టి పెడితె బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## సత్యవేడు దేవాంగ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ.

**సత్యవేడు,మేజర్ న్యూస్.**



సత్యవేడు దేవాంగ సంక్షేమ సంఘం కాలమాన పట్టికను అధ్యక్షులు జక్కుల పాండురం గయ్య ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధుల నడుమ ఘనంగా ఆవిష్కరించారు. ఉపాధ్యక్షులు గణపతి,ప్రధాన కార్యదర్శి యారాశి మురళి కృష్ణ, కోశాధికారి పోజుల రవిబాబు, ఆర్గనైసింగ్ సెక్రెటరీ ఉదయ్ కుమార్,జాయింట్ సెక్రెటరీ మాచర్ల చెంచులయ్య,కార్యవర్గ సభ్యులు మన్నె బాబు,మన్నె గిరి కుమార్, మన్నె అయ్యప్ప,బండారు హరి రామ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు పాండురంగయ్య మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంఘ శ్రేయస్సుకు సంఘం సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆర్థిక,సామాజికముగా అన్ని రంగాలలో ముందుకు రాణించాలని,అందుకు ఐక్యతగా ఒకరికొకరు సహాయ సహకారం అందించుకోవాలని అన్నారు.

## తమిళనాడులో సముద్ర స్నానానికి వెళ్లి ఆటో డ్రైవర్ మృతి

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్.**



వరదయ్యపాలెం బస్టాండ్ లో కూరగాయల దుకాణం నడుపుతున్న నాగమ్మ కుమారుడు,ఆటో డ్రైవర్ దారా రామ్ ప్రసాద్ ఓంశక్తి మాల వేసుకుని తమిళనాడు లో గుడికి వెళ్లారు.తిరిగి వస్తుండగా సముద్ర స్నానం చేస్తుండగా మృత్యువు వాతపడ్డాడు.సముద్రపు అల రాంప్రసాద్ ని లాక్కొని వెళ్లిపోవడంతో ఈ ఘటన జరిగినట్టు సమీప బంధువులు తెలిపారు.రామ్ ప్రసాద్ మృతి తో ఇందిరానగర్ పంచాయతీ,పద్మావతిపురం గ్రామంలో,ఇటు వరదయ్యపాలెం ఆటో స్టాండ్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# జోరుగా.. హుషారుగా.. ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడలు.









**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్.**

వరదయ్యపాలెం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో 13 సచివాలయంకు సంబందిం చిన క్రీడా కారులకు మండల స్థాయి కొన్ని పోటీలు నిర్వహిం చారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిం చిన ప్రకారం గ్రామీణ స్థాయి లో విజేతలు అయిన జట్లను, మండల స్థాయిలో అధించి, ఇక్కడి విజేతలను నియోజక వర్గం స్థాయికి తీసుకెళ్లడం జరుగుతుందని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు తెలిపారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ బొప్పన పద్మావతమ్మ,స్థానిక సర్పంచ్ జ్యోతి,వైసీపీ మండల కన్వినర్ దయాకర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,జేసీఎస్ కన్వినర్ కే వెంకటయ్య,(చిన్న),వినోద్ యాదవ్, రాజేష్,అతిధులుగా పాల్గొని కార్యక్రమంను ప్రారంభించారు.ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశ్యంను క్రీడాకారులకు తెలియజేస్తూ,ఈ అవకాశం ను గ్రామీణ స్థాయి క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని,తమ ప్రతిభను కనబరచి,అభివృద్ధి చెందాలని అన్నారు.రాష్ట్ర స్థాయిలో పాల్గొనడానికి వేదిక సిద్దగా ఉందని,స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు కొనసాగాలని,లక్ష్యం వైపు అడుగులు వేయాలని వక్తలు సూచించారు.పీడీ లు కుమార్, ముద్దు కృష్ణ,13 సచివాలయాల సిబ్బంది తదితరుల పర్యవేక్షణలో సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో క్రీడలు కొనసాగాయి.గురువారం నాడు బత్తల వల్లం గ్రామం నందు క్రికెట్ పోటీలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉప అధ్యక్షుడు యన్నం రాజేంద్ర ప్రసాద్,ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి,మురళి రెడ్డి, తదితర నాయకులు,ఈఓ బసి రెడ్డి, పద్మనాభరాజు,హరిప్రియ, రాజేశ్వరి,చిట్టీబాబు,తిరుమల,తదితర పంచాయతీ సెక్రటరీలు,సచివాలయం సిబ్బంది, క్రీడాభిమానులు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామర్ల హరి,ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ప్రతి మటన్ చికెన్ దుకాణములలో ధరల పట్టిక పెట్టాలి.

**కుప్పం, మేజర్ న్యూస్ :**



కుప్పం మున్సిపాలిటీ పరిధిలోగల మటన్ ,చికెన్ దుకాణ ములలో షాపు షాపుకు ధరలలో వ్యత్యాశములతో విచ్చలవిడిగా ప్రజలను దోచుకుంటున్నారని మున్సిపాలిటీ కమిషనర్ కి ఆర్టిఐ అవన్నీ సొసైటీ వివిధ హోదాలో ఉన్న సభ్యులు అర్జీ సమర్పించారు. కుప్పం మున్సిపల్ పరిధిలో తప్పనిసరిగా ప్రతి దుకాణాలలో ధరల పట్టిక ప్రదర్శించవలసిందిగా కుప్పం ప్రజల తరఫున ఆర్టిఐ అవన్నీ సొసైటీ వివిధ హోదాలో ఉన్న సభ్యులు కుప్పం మున్సిపాలిటీ కమిషనర్ కి రెప్రజెంటేషన్ ను బుదవారం సమర్పించారు.మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రతి దుకాణాల్లో ధరల పట్టిక పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.

## చంద్రబాబుకు బెయిల్.. కుప్పంలో టీడీపీ సంబరాలు



**కుప్పం,మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పైన పెట్టినటువంటి అన్ని కేసులకు హైకోర్టులో బెయిల్ మంజూరైన సందర్భంగా కుప్పం బస్టాండ్ ఆవరణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్న కుప్పం టిడిపి నాయకులు, కార్యకర్తలు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిచెట్టారు. మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు రాజుకుమార్ మాట్లాడుతూ. తమ అధినేతపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టినా హైకోర్టులో న్యాయం గెలిచిందని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి రావడం తధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో స్వల్ప ఉధృక్తత..

**గుడిపల్లి మేజర్ న్యూస్:-**



ఆడుదాం ఆంధ్రాలో కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి మండలంలో బుధవారం నాడు మండల స్థాయి క్రీడా పోటీలను మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు క్రీడ పోటీలు నిర్వహించగా అందులో ఆటగాళ్ల మధ్య స్వల్ప ఉధృత చోటు చేసుకోవడం జరిగింది. ఆటగాళ్ల మధ్య వాదోపవాదాలు జరుగుతున్న సందర్భంలో పలువురు క్రీడాకారులు కొట్టుకోవడంతో ఆ పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లడంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులు కాస్త సమయం ఆపివేశారు. దీనిపై ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో యువకుల మధ్య ఘర్షణలకు తావుతీస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఘర్షణలకు పాల్పడిన క్రీడాకారులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## నిరంతరం ప్రజా సేవలో.. ప్రజలకు అందుబాటులో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్




**కుప్పం,మేజర్ న్యూస్:**

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో వివిధ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ.. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ బుధవారం అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్న కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.సమతా సంకల్పంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ తెలియజేసినారు.అదే విధంగా కుప్పం మున్సిపాలిటీలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ ఆటగాళ్లతో కలిసి ఆడుదాం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ వీక్షించడం జరిగింది.కుప్పం మున్సిపాలిటీలోని ఆరవ వార్డు అనిమిగానిపల్లి మరియు తంబిగానిపల్లి సచివాలయానికి సంబంధించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీమతి జయంతి ఇళయరాజా ఆధ్వర్యంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మరియు వైస్ చైర్మన్ మునుస్వామి సమక్షంలో కుప్పం కొత్తపేట నుండి పిహెచ్సి అర్బన్ సెంటర్ లో నిర్వహించారు.కుప్పం నియోజకవర్గం అడవి బుదుగురు వైఎస్ఆర్సిపి సర్పంచ్ శ్రీమతి మధుబాల ఆకస్మికంగా మరణించడంతో ఈమెకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుప్పం మున్సిపాలిటీలోని 24 వార్డు బి. సి కాలనీ సంబంధించిన వైఎస్ఆర్సిపి లీడర్ భాస్కర్ అనారోగ్యంతో మరణించగా వీరిని నివాళులర్పించి వైయస్సార్ పార్టీ తరఫున 10000 వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 24వ వార్డుకు సంబంధించిన వెంకటపతి అనారోగ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని కూడా పది వేలు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆంజనేయ గుడి చైర్మన్ కుమరేషన్ గారి సతీమణి గతవారం హఠాత్తుగా మరణించడంతో బుదవారం వీరి ఇంటికి పోయి చిత్ర పటానికి పూలమాలవేసి అతని కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. కుప్పం మున్సిపాలిటీలో వడ్డీ చెరువు దగ్గర మున్సిపాలిటీ నిధులతో నిర్మాణం చేపట్టిన కల్వర్టు పనులను పరిశీలించారు. కుప్పం మున్సిపాలిటీలోని చెరువులకు సంబంధించి చేపలు పంపు పెంపకంలో భాగంగా వివిధ చెరువుల్లో ప్రభుత్వం అందిస్తున్న చేపల పెంపకం ద్వారా చెరువులో చేప పిల్లలను పెంచడానికి వీలుగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ గారితో పాటు వైస్ చైర్మన్ మునిస్వామి, వార్డు కౌన్సిలర్లు రంగన్న, సయ్యద్ అలీ, గణపతి, మోహన్ రామ్, జగన్,రవి, రాజ్ కుమార్, కోఆప్షన్ మెంబర్ అరుల్, కో కన్వీనర్ జయశంకర్.రాజా, రత్న మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీట్ల కేటాయింపులో మాదిగలకు ప్రాధాన్యత కల్పించండి



ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్చం అందజేస్తున్న వైకాపా నాయకులు వెంకటేష్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:**

2024 ఎన్నికల్లో సీట్ల కేటాయింపు విషయంలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని చిత్తూరు జిల్లా యాదమరి మండలం తెల్లరాళ్లపల్లెకు చెందిన ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏపీ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వరదరాజులు మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మధ్యాహ్నం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజుతో కలిసి విజయవాడలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి పూతలపట్టు నియోజకవర్గం వైకాపా టికెట్ కేటాయింపుపై చర్చించారు. స్వాతంత్రం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లోనూ అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు తగు ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు. ఈ విధానాన్ని మార్చాలని ఎంపీని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 అసెంబ్లీ నాలుగు లోక్సభ స్థానాలను మాదిగ సామాజిక వర్గాన్ని కేటాయించాలని, అదే క్రమంలో పూతలపట్టు అసెంబ్లీ స్థానాన్ని వైకాపా అభ్యర్థిగా చిత్తూరు నగరానికి చెందిన కోడిగుంట వెంకటేష్ కు కేటాయిస్తే తప్పకుండా ఎమ్మెల్యేగా

## బహిరంగ వేల ప్రకటన

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

క్రొత్త కలెక్టరేట్ ప్రాంగణములోని జిల్లా అర్ధ గణాంకాధికారి కార్యాలయము ఎదుట ఈ నెల 11.వ తేదీన ఉదయం 11గంటలకు జిల్లా అర్థ గణాంకాధికారి, చిత్తూరు వారి సమక్షములో బహిరంగ వేలము వేయబడును. ఆసక్తి కలిగి పాల్గొన్న వారు రూ. 10,000 జిల్లా అర్థ గణాంకాధికారి, చిత్తూరు వారి పేరు మీద డి.డి తీసి చెల్లించవలయును. ఇతర వివరములకు జిల్లా అర్థ గణాంకాధికారి కార్యాలయములో పర్య వేక్షకుల వారిని సంప్రదించాలని తెలియ జేయడమైనది.

### టి డీ పి మాజీ కౌన్సిలర్ కుటుంబానికి

## జి జే యం ఆర్థిక సాయం



టిడిపి మాజీ కౌన్సిలర్ కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్న జిజేఎం ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్.

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

నగరం లోని స్థానిక శంకరయ్య గుంటకు చెందిన మాజీ కౌన్సిలర్ మురళి కోడలు మీనాక్షి గుండెలో రంధ్రం ఏర్పడి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేక మెరుగైన వైద్యం పొందలేక గత కొంత కాలం ఇబ్బంది పడుతున్నారు. బుధవారం నగరంలోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల జీ జే యం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ ను కలిసి తమ దీనస్థితిని తెలియ జేయగా స్పందించిన జి జే యం తక్షణ సాయంగా ఒక లక్ష రూపాయలను మాజీ కౌన్సిలర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

### ఎం.సి.ఏ 3వ సెమిస్టర్ ఫలితాలలో

## విజయం బిజనెస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ






**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాల యం నిర్వహిం చిన ఎం సి ఏ 3వ సెమిస్టర్ ఫలితాలలో విజయం బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ జి పి ఏ లు సాధించారని ఆ సంస్థ అధినేత ఎం. తేజోమూ ర్తి తెలిపారు. మే 2023 లో నిర్వహించిన సెమిస్టర్ ఫలితాలు మంగళ వారం విడుదల చేశారని, అందులో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచారని ఆయన తెలిపారు. జిపిఏ సాధించిన విద్యార్థులుఎన్. సరస్వతి 831 జి పి ఏ, కె. హరి ప్రసాద్ 8.25 జి పి ఏ, పి. ఉమ మాహేశ్వరి 8.24 జి పి ఏ, బి. జ్యోతీశ్వరి 8.19 జి పి ఏ, ఎం. మహతి 8.19 జి పి ఏ పరీక్షలకు హాజరయిన వారిలో 87.250 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ డా. శైలజామూర్తి, ప్రిన్సిపల్ డా. కె. జయంత్. అధ్యాపకులు శ్రీనివాసన్, రఘురామ్, దినకర్, కవిత చంద్రమౌళిలు అభినందించారు.

## 35 లక్షల విలువచేసే సిల్వర్ ఆర్నమెంట్స్ పట్టివేత

**గుడిపాల ,మేజర్ న్యూస్.**



చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాల వేంర్కం నరివాద్దల వద్ద చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిం ది ఇందులో భాగంగా డీఎస్పీ శ్రీనివాస్ మూర్తి వెస్ట్ సర్కిల్ సీఐ రవిశంకర్ రెడ్డి మరియు గుడిపాల ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో ముత్తి రాసి కుప్పం తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా సుమారు ఉదయం 10 గంటల సమయంలో తమిళనాడుకు చెందిన 6423 గల తమిళనాడుకు చెందిన క్రియేట్ కారులో సుమారు 49 కేజీల సిల్వర్ ఆర్నమెంట్స్ ఎటువంటి బిల్స్ లేకుండా తీసుకెళుతుండగా వాహనాన్ని ఆపి తనిఖీ చేసి వారిని బిల్లులు చూపించమనగా ఎటువంటి బిల్లులు చూపించలేదని కారుతోపాటు సిల్వర్ ఆర్నమెంట్స్ సీజ్ చేయడం జరిగింది. దీని విలువ సుమారు 35 లక్షలు ఉంటుందని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. సీజ్ చేసిన సామాగ్రిని కమర్షియల్ టాక్స్ ఆఫీస్ కి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి, సిఐ, ఎస్ఐ ,లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 7నాటు తుపాకీలు స్వాధీనం

**గుడిపాల మేజర్ న్యూస్**

గుడిపాల మండల కేంద్రంలో చిత్తపార గ్రామ అటవీ ప్రాంతంలో ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో తనిఖీల నిర్వహించగా తనిఖీల్లో భాగంగా ఏడు నాటు నాటు తుపాకీలు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు .ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా నాటు తుప్పలు కలిగి ఉండటం అడవి జంతువులను చట్టరీత్యా నేరం, ఎవరి దగ్గరైనా నాటు తుపాకులు ఉన్నట్లయితే స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్ కి వచ్చి నాటు తుపాకిలను ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఒకవేళ మా తనిఖీల్లో పట్టుకున్నట్లయితే ఆమ్స్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్సై రామ్మోహన్ తో పాటు ఏఎస్ఐ మునువేలు చలపతి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పేద వాడి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలో సేవలు డాక్టర్ రష్మిత

**గుడిపాల, మేజర్ న్యూస్.**



గుడిపాల మండల కేంద్రంలో మరకాల కుప్పం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ రశ్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు75మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత , దివ్య, దేవ ప్రీతి రాధా , యమునా ,104 ప్రవీణ్ సిబ్బంది ,రోగులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు వి యన్ ఆర్ సంక్రాంతి కానుకలు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

**సమాజంలో**అధికారులకు, రాజకీయ నాయకులకు, ప్రజలకు మధ్య వారిదిగా నిస్వార్థ సేవలు అందిస్తున్న పాత్రికేయ సోదరులకు ఏ పీ ఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయాలందర్ రెడ్డి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా బుధవారం స్థానిక చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయులకు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్తరపున మాజీ కౌన్సిలర్ కే పీ శ్రీధర్ నూతన వస్త్రాలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోకనాథన్ , ప్రెస్ క్లబ్ కార్యదర్శి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా చిత్తూరులో నూతన సంప్రదాయానికి ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ విజయనంద రెడ్డి శ్రీకారం చుట్టారని, 2019 కరోనా ప్రభావంతో పా త్రికేయులు ఇబ్బందుల్లో ఉన్న సందర్భంలో తన వంతు సాయంగా ప్రతి పాత్రికేయ కుటుంబానికి అండగా ఉంటూ నిత్యవసర సరుకులను అందించారు. నాటి నుంచి నేటి వరకు ప్రతి సంక్రాంతి పండుగలన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పాత్రికేయ సోదరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన వస్త్రాలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాత్రికేయులు పాల్గొన్నారు.ఫోటో. పాత్రికేయులకు నూతన వస్త్రాలను అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ కే పి శ్రీధర్ చక్రి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు.

## రష్ లో వేడుకగా సంక్రాంతి సంబరాలు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని రష్ ఆసుపత్రిలో బుధవారం సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరై సంక్రాంతి సంబరాలు ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతిని, సాంప్రదాయ విలువలను వాటే పండుగ సంక్రాంతి అని అభివర్ణించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలతో కూడిన పండుగలను భావితరాలకు అందించి తద్వారా తెలుగు సంస్కృతిని పరిరక్షించాలని కోరారు. అనంతరం సిపాయి గోవిందరెడ్డి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు, రష్ ఆసుపత్రి సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రష్ ఆసుపత్రి డాక్టర్లు మౌనారెడ్డి, వివి.కృష్ణ, తేజస్విని, లీలావతి, రోజానూర్, సుబ్బారావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్లో విద్యార్థులకు వసతులు కల్పించాలి

### బీసీ సంఘం అధ్యక్షులు నాగరాజు డిమాండ్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



జిల్లాలోని బీసీ హాస్టల్స్ లో విద్యార్థులు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి సదుపాయాల కల్పించాలని జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సత్యవేడు, నాయుడుపేట డివిజన్ పరిధిలో ఉన్న తడలోని బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించలేదన్నారు. విద్యార్థులకు అందించాల్సిన పౌష్టికాహార వస్తువులను అక్కడ వార్డెన్ మాయం చేస్తూ విద్యార్థులను దగా చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు వార్డెన్ పై చర్యలు తీసుకుని విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ అందించాలని, విద్యార్థులను దగా చేస్తున్న వార్డుపై చర్యలు తీసుకోవాలని ఇటీవల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షులు వాసు కుమార్ గౌడ్, బీసీ సంఘం నాయకులు రామ్ కుమార్ నాడార్, ఎస్వియూ పాలకమండలి సభ్యులు మల్లారపు మధు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి కలిగిన వ్యక్తి అరెస్టు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**



గంజాయి కలిగిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు తిరుపతి స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు. సిఐ నాగరాజు రెడ్డి వివరాల మేరకు బుధవారం నగర పరిధిలోని డివిఆర్ హాస్పిటల్ ప్రాంతంలో తనిఖీలు చేపట్టామన్నారు. కాటన్ మిల్లుకు చెందిన కొండాటి శ్రీసాయిచందు అనే వ్యక్తి వద్ద 1.2 కేజీల గంజాయిని గుర్తించి అదుపులోకి తీసుకొన్నామన్నారు. గంజాయి సరఫరా చేస్తున్న మరొక వ్యక్తిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని రిమాండ్ కు పంపామన్నారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ ఎన్.మనోహర్, కానిస్టేబుళ్లు చిరంజీవి, వినోద్, శోభారాణి పాల్గొన్నారు.

## ఆరోగ్య సంక్షేమంతో పాటు సేవలు విస్తృతం

### వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ పిలుపు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**




సమిష్టి కృషితో ఆరోగ్య పరిరక్షణతో పాటు సామాజిక సేవలను మరింత విస్తృతం చేయాలని నాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ వాకర్స్ సంఘ ప్రతినిధులకు పిలుపు నిచ్చారు. కేటీ రోడ్డులోని చెంజీప్లాజాలోని రోటరీ భవన్లో బుధవారం సాయంత్రం తిరుపతిలోనిటిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వాకర్స్, రామచంద్ర పుష్కరిణి వాకర్స్, ప్రకాశం మునిసిపల్ పార్క్, తారకరామా స్టేడియం వాకర్స్ వినాయకసాగర్, గోవిందరాజ కాలేజ్ వాకర్స్ 14 అసోసియేషన్వాకర్స్ అసోసియేషన్స్ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ సంపాదనే ధ్యేయంగా సాగుతూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తూ రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం రోజులో గంట సేపు నడక, తేలికపాటి వ్యాయామాలపై దృష్టి సారించడం అలవరచుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాకింగ్ కోసం వచ్చే వాకర్స్ ఆరోగ్య పరిరక్షణ కోసం మెడికల్ క్యాంపులు, వైద్య శిభిరాలు, రక్తదానం వంటి వాటిని ఏర్పాటు ఆరోగ్యకర జీవనానికి చేయూత నివ్వాలని కోరారు. అలాగే ప్రతి వాకర్స్ సంఘం సేవా దృక్పథంతో పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు, పిల్లలకు స్కూల్ఫేజులు, స్కాలర్షిప్ వంటివి అవసరమైనప్పుడు సహాయం చేసి చేయూతనివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ దేవరాజులు, వెంకట్రెడ్డి, రెడ్డివారి ప్రభాకర్రెడ్డి, . ఉదయగిరి రఘు, బాసికర్ల రఘు, గోపిప్రసాద్, రామమూర్తి, విజయభాస్కర్ రెడ్డి పాటు 14 వాకర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ నాయకత్వాన్ని బలపరచండి : ఆప్ నేతలు పిలుపు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

సామాన్యుడికి అండగా నిలుస్తున్న అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వాన్ని బలపరచి చీపురు గుర్తుకు ఓటు వేసి ప్రతి సామాన్యుడు ఓటుతో సత్తా చాటాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట చలపతి, తిరుపతి పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ లు పిలుపునిచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్ర తిరుపతిలో చేపట్టారు. ఇందులో భాగంగా 14వ రోజు 13వ వార్డు యస్.జి.ఎస్.ఆర్ట్స్ కళాశాల రోడ్స్, బైరేగ పట్టెడ మెయిన్ రోడ్, యస్.టీ.వీ.నగర్ ప్రాంతాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి, పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ లు కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సామాన్యుడు కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చీపురు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డులలో పర్యటనలో డ్రైనేజీ సమస్యలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, అలాగే చాలా చోట్ల మ్యానువల్స్ లేవని తద్వారా ప్రజలు కాలువల్లో పడే ప్రమాదం ఉన్నదని, వెంటనే ప్రభుత్వం పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఆసక్తి కలిగిన వారిని పార్టీలో సభ్యులుగా నాయకులుగా చేర్చుకోవడం జరిగిందని చెప్పారు. స్వచ్ఛందంగా పార్టీ అభిమాని చంద్రబాబు రెండువేల కరపత్రాలు ముద్రణకు చేయూతనిచ్చారు. వారికి పార్టీ జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజి, అహమద్, మనోజ్, చాంద్ షాహిద్, మోహన్ పాల్గొన్నారు.

## వేతన సవరణకై ఎల్ఐసి ఉద్యోగుల విధుల బహిష్కరణ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



వేతన సవరణ తక్షణం జరపాలని కోరుతూ ఎల్ఐసి ఉద్యోగులు తిరుపతిలోని బ్రాంచ్ 1, బ్రాంచ్ 2, సేల్స్ ట్రైనింగ్ సెంటర్లలో బుధవారం మధ్యాహ్నం 12 గంటల 30 నుంచి గంట పాటు విధులు బహిష్కరించి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నా నుద్దేశించి ఉద్యోగుల డివిజన్ నాయకుడు వై. కృష్ణ కుమార్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న వేతన సవరణ వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. క్లాస్ వన్ అధికారుల జిల్లా నాయకులు ఇ.వెంకట ముని మాట్లాడుతూ మాట్లాడుతూ క్లాస్ 1 క్లాసు2, క్లాస్ త్రీ ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. డెవలప్ మెంట్ ఆఫీసర్ల నాయకులు తీర్థానంద రెడ్డి మాట్లాడుతూ యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, రమేష్, రామ్, రమేష్ కుమార్, రాజశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన సర్వేపై నేడు సమావేశం : కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



కులగణన సర్వే మండల, మున్సిపల్ స్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని, ఈ మేరకు గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు కచ్చపి ఆడిటోరియంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ సమావేశానికి కార్పొరేషన్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, అన్ని కుల సంఘాల నాయకులు, సచివాలయ సిబ్బంది, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, అన్నీ కుల సంఘాలు వారు, సచివాలయ సిబ్బంది, సెక్టోరల్ ఆఫీసర్లు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.

## స్నాతకోత్సవానికి కేంద్రమంత్రికి ఆహ్వానం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ఢిల్లీలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆ వర్సిటీ విసి ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని సనుకూలంగా తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం స్థితిగతులను జరుగుతున్న విషయాలను విసి మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా జగన్నాథ అష్టకం, ఉత్కల క్యాలెండర్ 2024 ను ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ జగన్నాథ అష్టకం, ఉత్కల్ క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తిను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉత్కలపీఠం డైరెక్టర్ డా. జ్ఞానరంజన పండా ఉన్నారు.

## చంద్రబాబు నాయుడు ని విమర్శించే స్థాయి నీది కాదు




**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్,**

ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోకి అరంగేట్రం చేస్తున్న మోహిత్ రెడ్డి నీకు, ఏ మాత్రం రాజకీయ అవగాహన లేక ప్రపంచ స్థాయి పేరు ఉన్న చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి నీకు లేదని తిరుపతి తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి హితోవు పలికారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంత సీనియర్ నాయకుడైన చంద్రబాబును తాతా అని సంబోధించినప్పుడు తాతకు దగ్గులు నేర్పించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాజకీయాల్లో కొత్తగా వస్తున్న నీవు నోటికి వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదన్నారు. పిల్ల తనతో మాట్లాడడం మానుకొని హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలన్నారు.. ఈ విలేకరి సమావేశంలో తెలుగుదేశం నాయకులు శ్రీధర్ నాయుడు గోపి శరవణ పాండు ఈశ్వరయ్య శ్రీనివాసులు భాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి



**కార్వేటి నగర్ (మేజర్ న్యూస్):**

ప్రభుత్వ మద్యం దుకాణాల తో పాటు ఆ పరిసర ప్రాంతాలను కూడా శుభ్రం గా ఉంచుకోవాలని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ శాస్త్రి సంబంధిత సిబ్బంది కి సూచనలు జారీ చేశారు. చిత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు మరియు డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు బుధ వారం కార్వేటినగరం మండలంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాను తనిఖీ చేస్తున్న షాపులను దగ్గరుండి శుభ్రం చేయిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం వల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయడానికి ఆస్కారం ఉండదన్నారు. ఆన్లైన్ ఆప్ ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీ లలో ఆయన వెంట వెరిఫికేషన్ ఆఫీసరు కుమార్ జాన్సన్ తో పాటు సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక 2024క్యాలెండరు ఆవిష్కరణ



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్**

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కు హాజరైన ముఖ్యలచే సూర్య దిన పత్రిక2024క్యాలెండరును ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వంకు, ప్రజలకు వారధిగా ఉంటూ,రాజకీయాలకు అతీతంగా, నిత్యం,జనం కోసమే పాటు పడే పత్రిక"సూర్య దిన పత్రిక"అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం రాజు, వైస్ ఎంపీపీ బొప్పన పద్మావతి, జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,స్థానిక సర్పంచ్ జ్యోతి,వైసీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,జేసీఎస్ కన్వీనర్ కే వెంకటయ్య (చిన్న),యన్నం రాజేంద్ర ప్రసాద్,వినోద్ యాదవ్,మురళి రెడ్డి,రాజేష్,పీడీ బందిల కుమార్,ఈఓ బసిరెడ్డి,పిఎస్ పద్మనాభరాజు,తదితర సచివాలయం సిబ్బంది,మండల ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామర్ల హరి,ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు(సూర్య రిపోర్టర్),కోశాధికారి ఉమా మహేష్,మాయారీ మహేష్, నాగార్జున,రాఘవ,ఇళయరాజా,తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి తల్లి

## మృతదేహానికి నివాళులర్పించిన థామస్

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం కెపి అగ్రహారం పంచాయతీ చిత్తూరు పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి బీగాలు రమేష్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. వెంట ఆరు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి జనార్దన్ రాజు, రామచంద్ర రాజు, నాగేశ్వరరావు, చంగల్రా యాదవ్ , రవి యాదవ్, దామోదరం, మురళి అన్నామలై ,నిధి. మోహన్ మురళి గురుసాల కిషన్ చంద్, భూపతి చినబాబు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# లైఫ్ సర్టిఫికెట్ జారీ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరం మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లైఫ్ సర్టిఫికెట్ను ఉచితంగా సమస్త ద్వారా అందజేశారు. విశ్రాంత ఉద్యోగులు ప్రతి సంవత్సరం మార్చి 1వ తేదీ లోపల జీవన్ ప్రమాణ్ పోర్టల్ లో తమ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని, గత రెండు సంవత్సరాలుగా కార్వేటి నగరం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ రాచపాళెం వారి ఆధ్వర్యంలో కార్వేటి నగరం మండలం చుట్టుపక్కల ప్రాంతాల విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కార్వేటినగరం విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ట్రెజరర్ విజయ్ కుమార్ పిళ్ళై అన్నారు. స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ద్వారా కార్వేటినగరం డైట్ కళాశాల లెక్చరర్ బి చెంగల్ రాజు, మరియు వారి సతీమణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సత్యవేడు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి భారతి గార్లచే కార్వేటినగరం పెన్షన్ భవనం నందు నిన్న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు 70 మంది పెన్షనర్లకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ రాచపాళెం ప్రధాన కార్యదర్శి బి చెంగల్ రాజు, గారు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత మూడు సంవత్సరాలుగా నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిరవధికంగా నిర్వహిస్తున్నామని, విద్య, ఆరోగ్యం, ఆకలి తీర్చడం అనే ప్రధాన లక్ష్యాలతో తమ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పెన్షనర్లకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే కార్యక్రమం కార్వేటినగరం, పుత్తూరు, వడమాలపేట, తిరుపతి మరియు నగరిలలో నిర్వహించబోతున్నామని తెలియజేశారు. అనారోగ్యంతో మంచానికి పరిమితమైన పెన్షనర్లకు వారి ఇంటి వద్దకే వెళ్లి లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడం జరుగుతుందని దీనికోసం తమ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెంగమ్మ ఇతర సభ్యులు, సర్వీస్ పెన్షనర్లు మరియు ఫ్యామిలీ పెన్షనర్లు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి 2116 లు విరాళం అందజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవళంపేటలో బుధవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ చొక్కా గోవిందయ్య ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. సామాజిక న్యాయ మహా శిల్పం సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా నారాయణ స్వామికి ఇవ్వాలి



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్ :** కార్వేటినగరం మండలం కత్తిర పల్లి గ్రామంలో వైసీపీ ముఖ్య నాయకులు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి టెంపుల్ చైర్మన్ కె కేశవ రెడ్డి, సమక్షంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ రానున్న రానున్నఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థిగా నారాయణ స్వామికి కేటాయించాలని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి కార్వేటి నగరాన్ని దత్తుకు తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు, అభివృద్ధిని చూసి పార్టీ అధిష్టానం సీట్ కేటాయించాలన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ శేఖర్ రాజు, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ యాదవ్ , మాజీ కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు చందు రాజు, రాంబాబు రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, మునేంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, సర్పంచ్ మాణిక్య రెడ్డి, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**పుంగనూరు, మేజర్ న్యూస్:** ఓ వివాహిత ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. సిఐ రాఘవరెడ్డి కథనం మేరకు హిదాయత్ నగర్ లో కాపురం ఉండు పురుషోత్తం భార్య హేమలత (37) కుటుంబ కలహాలతో ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని తల్లిదండ్రులు ఆందోళనకు దిగడంతో విషయం తెలుసుకున్న పోలీసులు భర్త పురుషోత్తంను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శ్రీరాముని అక్షింతలు గడపగడపకి పంపిణీ

**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :** అయోధ్య శ్రీరామ చంద్రుల వారి అక్షింతలు చౌడేపల్లి నందు గడపగడపకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీరామ భజనలతో ,పురవీధులలో తిరుగుతూ శ్రీరామనామం జపిస్తూ గడపగడపకు అక్షింతలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ఉదయం ప్రారంభమైనది. ఈ కార్యక్రమం లో చౌడేపల్లి సర్పంచ్ భరత్ వరుణ్,అనురాధ,లింగయ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర షెటిల్ విజేత చౌడేపల్లి జట్టు

**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :** ఆడుదాం ఆంధ్ర అనేది క్రీడలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక క్రీడా కార్యక్రమం. ఇది 2023 డిసెంబరు 15 నుండి 2024 ఫిబ్రవరి 3 వరకు నిర్వహించబడుతుంది. క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో బ్యాడ్మింటన్ డబుల్స్‌తో పాటు ఇతర సాంప్రదాయ భారతీయ ఆటలు, యోగా, టెన్నికాయిట్ 3 కి.మీ మారథాన్ ఆడుదాం ఆంధ్రలో భాగంగానిర్వహించబడుతాయి.గ్రామం/వార్డు సచివాలయం, మండల, నియోజకవర్గం, జిల్లా రాష్ట్ర స్థాయిలలో పోటీలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా చౌడేపల్లి మండల స్థాయి లో జరిగిన షెటిల్ ఫైనల్స్ లో చింతమాకుల పల్లి జట్టుపైన చౌడేపల్లి జట్టు గెలుపొందినది.చౌడేపల్లి జట్టు లో మనిసింగ్, బాలాజీ విశేష ప్రతిభ కనబరచారు.గెలుపొందిన జట్టును క్రీడాభిమానులు అభినందించారు.

ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగుల తో

## విధులు నిర్వహించేలా చూడాలి

: పిల్లల తల్లుల ఆవేదన

**కార్వేటినగరం( మేజర్ న్యూస్):**

కార్వేటి నగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమీపంలో 30 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి పిల్లల తల్లులు నిరసన శిబిరానికి చేరుకొని ప్రభుత్వం ఆదేశాలతో తాళాలను తొలగించి అంగన్వాడీల స్థానంలోకి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించడంతో అవగాహన లేని కొలువులో కాలంతో వస్తున్న వైనం అంగన్వాడి పాఠశాలకు వెళ్లడానికి పిల్లలు మొరాయిస్తున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల సమస్యను పరిష్కరించే దిశగా మీ ప్రభుత్వంలో మా పిల్లల జీవిత నిరోధకాన్ని తొలగించి మెరుగైన జీవిత గమనాన్ని సూచించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** సంక్రాంతి పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని లక్ష్మీ నరసింహ విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి పండుగను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు చాత్రోపాధ్యాయులు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కళాశాల ఆవరణంలో ముగ్గులు అందంగా తీర్చిదిద్దారు. పొంగలిపెట్టి దేవత మూర్తులకు నైవేద్యం సంప్రదించారు. భోగి మంటలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. ముందస్తు సంక్రాంతి సందర్భంగా ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డైరెక్టర్లు దిలీప్ కుమార్, ధనంజయ రెడ్డి, పురుషోత్తం, వెంకట్రమణ, కళాశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థి పాల్గొన్నారు.

# పాకాల మండలంలోటిడిపికి భారీ షాక్

**పాకాల మేజర్ న్యూస్**

కండువాలు కప్పి స్వాగతించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీకి పట్టున్న ఏకైక మండలం పాకాలలో కూడా భారీ షాక్ తగిలినట్లైంది. పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు వైఎస్ఆర్సీపీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ తిరుగులేని పార్టీగా ఎదుగుతోంది. బుధవారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నేతృత్వంలో మండలంలో జరిగిన అభివృద్ధికి జై కొట్టారు. సంక్షేమం వైఎస్ఆర్సీపీతోనే సాధ్యమని విశ్వసించారు. అందుకే టిడిపికి బై బై చెప్పారు. నమ్మి వచ్చిన వారికి అండగా ఉంటామంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి భరోసా కల్పించారు. వైఎస్ఆర్సీపీలో చేరడం కూడా టిడిపి శ్రేణులు పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేశారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా



దామల చెరువు నుంచి మబ్బునాయని పల్లి వరకు ఆటో ర్యాలీతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి నాయకుడు సంతోష్ ఆధ్వర్యంలో దాదాపు 35 మంది వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. పార్టీ మరింత బలోపేతానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. చంద్రగిరి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే జయదేవ నాయుడు, మండల పార్టీ కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, ఎంపీపీ లోకనాథ్ మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో దామల చెరువు పంచాయతీ మబ్బునాయన పల్లికి చెందిన సంతోష్, వినోద్, దాము, మదన, పేరసానిపల్లి పంచాయతీ.. తురకపల్లికి చెందిన భాషా ఖాన్, అస్గర్, జహీర్ ఖాన్, సాబ్జాన్, ఎస్ లాలూ, రఫీ, నజీర్, అబ్దుల్ ఖాదర్, మన్సూర్, అరగొండ భాష, శుభాన్, ఇస్మాయిల్, ఆటో రఫీ, నూరు మహమ్మద్ భాష, రషీద్, మాభాష, బాబు, కుమ్మరపల్లికి చెందిన హరికృష్ణ, హరీష్, పదిపుట్ల బైలు పంచాయతీ.. పెరుమాల గుడిపల్లికి చెందిన మనోహర్, నాగరాజ, వెంకటేష్, దామలచెరువు పంచాయతీ.. ఊటువంకకు చెందిన తిరుమలయ్య, ఆజాద్ నగర్ కు చెందిన యాసానుల్లా, పీరూ సాహెబ్, రమీజాబీ, తస్లీమ్, మంగినాయన పల్లికి చెందిన చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ప్రెసర్స్ డే



ఫార్మసీ కళాశాలలో మాట్లాడుతున్న మేనేజర్

**రామచంద్రపురం , మేజర్ న్యూస్ :** వెంకట్రామాపురం సమీపంలో నీ సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో బుధవారం ప్రేసర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రథమ సంవత్సరం బి ఫార్మసీ, ఫార్మా డీ, ఎం ఫార్మసీ విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వేడుకలు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి నాగరాజు రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కెనరా బ్యాంక్ కెనరా బ్యాంక్ తిరుపతి గౌరవ ముఖ్య అతిథులుగా మైధిల్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జె రంజిత రెడ్డి , ఉమాపతి సీనియర్ మేనేజర్ వారు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఉమాపతి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ అంత కీలకమైనదని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో చదివే విద్యార్థులు సమాజంలో ఉన్నతంగా స్థిరపడాలని ఉద్దేశంతో నిష్టాతులైన ఉపాధ్యాయులచే బోధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు క్లాసికల్, గ్రూపు, వెస్ట్రన్ డాన్సులుచేసి సహ విద్యార్థుల తో ఉత్సాహాన్ని నింపారు ఈ ప్రెష్ డే వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ ఎం సుమలత, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలి

### సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ పాకాల బ్రాంచ్ కార్యదర్శి



**పాకాల మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండలం పాకాల రైల్వే జంక్షన్ కేంద్రంలో బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ పాకాల బ్రాంచ్ కార్యదర్శి పి.ఎం శివకుమార్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా రైల్వే ఎంప్లాయిస్ సంగ్ పాకాల బ్రాంచ్ కార్యదర్శి పి.ఎం శివకుమార్ మాట్లాడుతూ మా డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు మా పోరాటాలు కొనసాగిస్తాం అని తెలిపారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలని డిమాండ్ చేశారు.ఎన్.పి.ఎస్( నేషనల్ పింఛన్ స్కీమ్)ను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ శంకర్,తులసి రామ్ రెడ్డి,చైతన్య కుమార్,హేమంత్ కుమార్,వెంకటేష్,దయానంద్,ఇతర సంఘ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## పెద్దపంజాణి ఎస్టియు నూతన కార్యవర్గం

### -అధ్యక్షుడిగాబాబురెడ్డి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండల రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యవర్గ ఎన్నికలు బుధవారం శ్రీరామపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పరిశీలకుడు లింగమూర్తి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఎస్టియు మండల అధ్యక్షుడుగా మండల అధ్యక్షుడిగా బాబు రెడ్డి మూడవ పర్యాయం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గురుప్రసాద్,ఆర్థిక కార్యదర్శిగా శివప్రకాష్ బాబు, ఎన్నికయ్యారు. మండల సిపిఎస్ కన్వీనర్ గా హరీష్,ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా బాలాజీ, మహిళా కన్వీనర్ గా స్వర్ణకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా కౌన్సిలర్లుగా జయరామప్ప తదితరులు ఎన్నికైనారు. మండల అధ్యక్షుడుగా ఎన్నికైన బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తన మీద నమ్మకంతో మూడోసారి కూడా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిత్యం నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా సేవ చేస్తూ పోరాడుతానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకుడు ఘంటామోహన్, జిల్లా అధ్యక్షులు దేవరాజురెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు కడియాల మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగామోహన్ తదితరులు హాజరయ్యారు.ఎన్నికైన నూతన కార్యవర్గానికి మండల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## దళితులకు స్మశాన స్థలం కేటాయించండి



**గంగవరం మేజర్ న్యూస్ :** గంగవరం మండలం కొత్తపల్లి పంచాయతీ తెట్టు మిట్ట గ్రామ దళితులకు స్మశాన స్థలాన్ని కేటాయించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ డివిజన్ నాయకులు మనీ ఆధ్వర్యంలో బుధవారం గంగవరం తాసిల్దార్ కు గ్రామస్తులతో కలిసి మెమోరాండం ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా డివి మునిరత్నం ,వేలయుధం , మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్తులు స్మశానం లేక చనిపోయిన వారిని చెరువులు, వంకలు ,వాగుల్లో పూడ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు పక్కా స్మశానాలు ఏర్పాటు చేయాలని చట్టాలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం వాటిని అమలు పరచడములో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. నవంబర్ 30వ తేదీన తెట్టుమిట్ట గ్రామములో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన సందర్భంగా స్మశాన విషయాన్ని జాతీయ మానవ హక్కుల సంస్థ వారితోపాటు గ్రామస్తులు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందిస్తూ గ్రామం వద్ద ప్రభుత్వ స్థలము ఉంటే కచ్చితంగా స్మశానానికి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని , గ్రామం వద్ద ప్రభుత్వ స్థలం ఉందని గుర్తు చేశారు. ఈ స్మశాన విషయంలో తాసిల్దార్ స్పందించి వెంటనే తెట్టుమిట్ట గ్రామానికి పక్కా స్మశానం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, సుబ్రమణ్యం, ఆనంద్, రెడ్డప్ప, వినోద్ కుమార్, శ్రీనివాసులు, బాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయతీకి అప్పగించిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం



**చౌడేపల్లి (మేజర్ న్యూస్) :** చౌడేపల్లి మండలం, చారాల గ్రామపంచాయతీ తిప్పకుంట సమీపంలో గల ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అలాగే సర్వేనెంబర్ 115 నందు దాదాపుగా 10 సెంట్ల స్థలాన్ని గ్రామపంచాయతీ కి అప్పగించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు, బ్యాంకు రెడ్డెప్ప మాట్లాడుతూ సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గాని పూలమాలవేసి నివాళులర్పించారు..కావున ఈ కార్యక్రమం కోసం అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామపంచాయతీ అధికారులు సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ కె.విజయకుమారి,పంచాయతీ కార్యదర్శి లత,సచివాలయం కార్యదర్శి మోహన్,డిజిటల్ అసిస్టెంట్ నాగరాజ,మహిళా కార్యదర్శి మణిమాల,సర్వేయర్ మణి చరణ్,వాలంటీర్లు,నాయకులు రవి కుమార్,పెద్దన్న,,గోవిందయ్య,బ్యాంకు రెడ్డెప్ప,ఉత్తరాది హరిప్రసాద్, శంకరప్ప, సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబీష్టద మృత్యుంజయ హుండీ ఆదాయం లక్షా ముప్పై ఆరువేలు

**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :**

చౌడేపల్లి లో వెలసిన అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి వారి హుండీ ని నాలుగు నెలల తర్వాత లెక్కింపు చేశారు.ఈ లెక్కింపు కార్యక్రమం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహక అధికారి కమలాకర్ ఆధ్వర్యం లో జరిగినది.స్వామి వారి హుండీ లెక్కింపు లో ఒక లక్షా ఆరువేలఐదువందల డెబ్బై రూపాయలు వచ్చినట్లు ఈ నగదును స్థానిక బ్యాంకులో జమచేస్తున్నట్లు గ్రూఫ్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణ అధికారి కమలాకర్ తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి టిడిపి వినతి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా కాలయాపన చేస్తుందని తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చందు ఆధ్వర్యంలో బుధవారం తెలుగు తమ్ముళ్లు వెదురు పోలీసులకు వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 2.3 ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని వారు పేర్కొన్నారు. సి.ఎం.ఐ.ఇ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 ఉన్న నిరుద్యోగిత డిసెంబర్ 2023 నాటికి 6.6% పెరిగిపోయిందని, జాతీయస్థాయిలో పట్టభద్రుల నిరుద్యోగిత రేటు 17.23 శాతం ఉంటే రాష్ట్రంలో 35.14 శాతం ఉందన్నారు. ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగానికి పాల్పడి 571 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని, గంజాయి, మత్తు పదార్థాలను నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. వీటన్నిటిని రాష్ట్ర ప్రభుత్వానికి పోలీసుల ద్వారా చేరవేయవలసి ఉందని వారు పోలీసులకు వినతి పత్రం అందజేశారు.

## పులిచెర్ల మండలంలో పోలింగ్ కేంద్రాలు పరిశీలన



**కల్లూరుమేజర్ న్యూస్ :** పుంగునూరు నియోజకవర్గంలో సదుం పులిచర్ల మండలాల్లో నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ప్రభాకర్ రెడ్డి విస్తృతంగా పర్యటించడం జరిగింది. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతుల పైన ఆరా తీశారు. వృద్ధులకు, వికలాంగులకు ఓటు వేసేందుకు వీలుగా కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులు ఆదేశించడం జరిగింది. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సౌకర్యము, కనీస మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో తాసిల్దార్ శేషగిరిరావు, వీఆర్వో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసేన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పలమనేరు మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి అమర్నాథరెడ్డి తనయుడు ప్రసేన్ రెడ్డి 36వ జన్మదిన వేడుకలు బుధవారం పలమనేరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి సతీమణి శ్రీమతి రేణుక రెడ్డి కేకును కట్ చేసి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా కార్యక్రమాలతో గొప్ప ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్బిసి కుట్టి,నాగరాజు,అఫ్రోజ్,మా భాష,లోకేష్, సుబ్బు,బాబాజాన్ లతోపాటు మహిళా నాయకురాళ్లు ప్రమీల, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి

## తెలుగుదేశం పార్టీ లోకి వలసలు

**- టిడిపి నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



టిడిపిలో చేరుతున్న వేడం గ్రామస్తులు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి మండలం, వేడాం గ్రామం నుండి మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి బత్తి రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి దొరై రాజ్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, సుధాకర్, గోపాల్, బాలాజీ, పట్టాభి, భాస్కరయ్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నాయకులుబొజ్జల సుధీర్ రెడ్డిని సాధారంగా పార్టీలోకి ఆహ్వానించరు, పార్టీలో చేరిన వారు మల్లికార్జున్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, చిట్టి బాబు, పి చిట్టి బాబు, రాజా బాబు, బాబు, మణి, పరశురామ్, శకరయ్య, 50 కుటుంబలుపార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకం చూడలేక గోపాలన్న పాలన కోసం మళ్ళీ టీడీపీలో చేరడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మెన్లు చెంచయ్య నాయుడు, పాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## ఇంటింటికి బొజ్జల కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణం ఇంటింటికి బొజ్జల కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డికి, బొజ్జల రిషితా రెడ్డికి శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు మంగళ హరతులు, పూల వర్షంతో స్వాగతం పలికారు, శ్రీకాళహస్తి పట్టణం 13 వ వార్డు ఎంజి స్ట్రీట్ లొ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి, వార్డు నాయకులు కాసరం రమేష్, రేణుక దేవి, హేమంత్, యూనిట్ షాకీర్ అల్లీ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్ళి అభ్యర్ధించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 13వ వార్డు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు

## ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో సంక్రాంతి సంబరాలు.

**కుప్పం,మేజర్ న్యూస్:**



కుప్పం పట్టణం లోని ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి వేడుకలను చేపట్టారు. మామిడి తోరణాలు కట్టి, రంగురంగుల ముగ్గులను వేశారు. అనంతరం తీపి పొంగల్ చేసి పంచిపెట్టారు. ప్రిన్సిపాల్ జ్యోతీశ్వరన్, అధ్యాపకులు జగదీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల దీక్షకు మద్దతు తెలిపిన డాక్టర్ రాజేష్ నాయుడు



**రేణిగుంట మేజర్ న్యూస్:**

కనీస వేతన హక్కులు కోసం గత ఏడాది డిసెంబర్ 12 నుండి రాష్ట వ్యాప్తంగా అంగన్వాడిలు చేస్తూన్న దీక్షకు సంబంధించి బుదవారం రేణిగుంటలో అంగన్వాడిలు చేస్తూన్న దీక్షకు మద్దతు తెలిపిన పోతుంగుంట గురవయ్య నాయుడు తనయుడు,డాక్టర్ రాజేష్ నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అంగన్వాడి వర్కర్ల కనీస వేతనాలు 26 వేల రూపాయలకు పెంచడం, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ గా మార్చాలని, అలాగే వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలకు పెంచాలని, హెల్పర్ల ప్రమోషన్లో నిబంధన రూపొందించాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి వారి కుటుంబ సభ్యుల్లో ఉద్యోగం బీమా ఇవ్వాలి అని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలి అనే అంశాలు అన్ని న్యాయమైన పోరాటమే మరియు రాజ్యాంగ బద్ధమే అని తెలియజేశారు. ఆనంతరం అంగన్వాడల కనీస అవసరాలు నిమిత్తం తన వంతు సహాయంగా కొంత ఆర్థిక విరాళాలను అందజేశారు.

## భూమి పూజ కార్యక్రమానికి విచ్చేయచున్న బియ్యపు పవిత్ర రెడ్డి



**రేణిగుంట మేజర్ న్యూస్:**

రేణిగుంట పంచాయతీ పరిధిలో ఉన్న గౌరీ నగర్ లో పెద్ద కాలవ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయురాలు బియ్యపు పవిత్ర రెడ్డి విచ్చేయచున్నరు అని రేణిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేష్ బుదవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పనులకు సంబంధించి యన్.ఆర్.జి.యస్ నిధులతో సుమారు అరవై లక్షల రూపాయల నిధులతో డ్రైనేజ్ కాలవా పనులు చేపట్టనునమని ఆయన అన్నారు. పంచాయితీ అభివృద్ధికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవతో పనులు చేపడుతున్నాం అని ఆయన తెలిపారు.

# శివయ్య సేవలో పత్తిపాడు శాసనసభ్యులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**



దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు పత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె.ఎస్ రామారావు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారులి. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, వేద పండితులు తదితరులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ పత్తిపాడు ఎమ్మెల్యేకి శివయ్య చిత్రపటం అందిస్తున్న దేవస్థానం చైర్మన్

## సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**- శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖులు,**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**





సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు, దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైయస్సార్ పార్టీ మహిళా నాయకు రాలు బియ్యపు పవిత్ర రెడ్డి, భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ బి చంద్రప్ప బుధవారం ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బడుగులు కొరకు ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తుందని తెలిపారు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్తలు ప్రచురించాలని కోరారు,



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం